తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

24 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 79

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు మేం సిద్ధం

- తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం
- గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్

### హైదరాబాద్ ను వేదిక చేయాలి

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనసుఖ్ మాండవీయాను డిప్యూటీ -మిగతా 2 లో



## ఇరు దేశాలు కలసి సంప్రదింపులు జరపాలి

- దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్ వివాద పరిష్కారం
- అందుకు భారత్ సహకించేందుకు సిద్ధం
- ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు
- ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

**తరంగాలు-కీవ్,**

ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇందుకోసం అన్నివిధాలా సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. యుద్ధం కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య -మిగతా 2 లో



## రుణమాఫీపై కావాలనే బీఆర్ఎస్ యాగీ

- గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు
- కెసిఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు
- తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

**తరంగాలు-హైదరాబాద్**

ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన -మిగతా 2 లో

## బెయిల్ కోసం కేజ్రీకి తప్పని ఎదురుచూపులు



### 5వతేదీకి విచారణ వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,** సీబీఐ నమోదు చేసిన ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిలు కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబర్ -మిగతా 2 లో




## సహనాన్ని పరీక్షిస్తే చర్యకు ప్రతిచర్య

- తుంగతుర్తి ఘటనలో పోలీసుల అత్యుత్సాహం
- జర్నలిస్టులను కూడా వదలడం లేదు
- రుణమాఫీ చారాణ వంతు కూడా కాలే
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**తరంగాలు-హైదరాబాద్,**

తమ సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరితే స్పందించలేదన్నారు. రుణమాఫీపై వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా? -మిగతా 2 లో



Anil D Ambani

## అనిల్ అంబానీపై సెబీ వేటు

- సెబీ రూ.25 కోట్ల జరిమానా
- మరో 24 సంస్థలపైనా నిషేధం

**ముంబై**

ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు -మిగతా 2 లో




## రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

- -కొత్త ప్రబుత్వానికి చిప్ప చేతికిచ్చిన బిఆర్ఎస్
- -అక్ర మ కట్టడాలకు గత ప్రభుత్వందే బాధ్యత
- -ఎమ్మెల్సీ కోదండరాం ఘాటు విమర్శలు

**హైదరాబాద్,**

రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టి పోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని టెక్నికల్ -మిగతా 2 లో

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు




- వివిధ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసే ప్రయత్నం
- స్పీడ్ పేరుతో కొత్తగా కార్యాచరణకు శ్రీకారం
- నేరుగా సిఎం రేవంత్ సమీక్షించేలా ప్రణాళిక

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది. స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు. పనులతీరు,పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. -మిగతా 2 లో



## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

- 370 అధికారణ రద్దుపై ఈ వైఖరేంటి
- కాంగ్రెస్ తీరును దుయ్యబట్టిన అమిత్ షా

**తరంగాలు-న్యూఢిల్లీ,**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు తీవ్ర విమర్శలు గుప్పించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు మేం సిద్ధం

(మొదటి తరువాయి)

సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించి వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఇరు దేశాలు కలిసి సంప్రదింపులు జరపాలి

(మొదటి తరువాయి)

పక్షాల మధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించినట్లు పేర్కొంది. మోదీ ఉక్రెయిన్ పర్యటన చరిత్రాత్మకమన్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఇక్కడ సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోదీ స్పష్టం చేశారని అన్నారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార, ఇంధన భద్రతతో పాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారని అన్నారు. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు. 'సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరముందనే భారత్ అభిప్రాయమని' విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురు నేతలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడి పుతిన్‌తో జులైలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు. జెలెన్‌స్కీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.

# రుణమాఫీపై కావాలనే బీఆర్ఎస్ యాగీ

(మొదటి తరువాయి)

నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మేం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి. మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు. చేసిన మంచి పనిని కూడా మేం ప్రచారం చేసుకోలేదు. గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్లు గుర్తించాం. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నాం. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్దిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. దరఖాస్తుల్లో తప్పులు సవరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదు. రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని రైతులకు సూచించాం. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నాం. అవన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలు. హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నా ఫామ్‌హౌజ్ ఉందని భారాస మీడియా బురద జల్లుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నా.. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా. మా అధికారులకు బదులు మీరే వెళ్లి కొలవండి. అక్రమం అని తేలితే.. కూల్చేయండని పొంగులేటి అన్నారు.

# సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

(మొదటి తరువాయి)

అని ప్రశ్నించారు. కేటీఆర్‌తో పాటు పలువురు భారాస నాయకులు డీజీపీని కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫిర్యాదు చేశారు. గురువారం తిరుమలగిరిలో భారాస ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. శిబిరాన్ని పోలీసులే తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి మళ్లీ వచ్చిందని డీజీపీకి చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు చారాణా కూడా రుణమాఫీ కూడా చేయలేదు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుందని కేటీఆర్ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే.. చలో ఢిల్లీ కాదు.. చలో ప్లలె చేపట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా..? రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారు.. గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..? అని కేటీఆర్ విమర్శించారు. అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తి చేసెదెవరు..?? అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప..అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా..అని ప్రశ్నించారు. రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా..20 సార్లు చేపట్టిన ఢిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. గుండుసున్నా. ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీల్లో.. రాష్ట్రాన్ని గాలికొదిలేసి.. అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యం అని కేటీఆర్ హెచ్చరించారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే తుంగతుర్తి రైతులపై, సీఎం రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై డీజీపీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్‌లపై దాడి జరిగిన విషయం విదితమే. దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు కూడా డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు.

# నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

(మొదటి తరువాయి)

మేనిఫెస్టోలో చెబుతున్న కీలకాంశాలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో పదేపదే దేశ సమైక్యత, భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. అబ్దుల్లా కుటుంబ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జమ్మూకశ్మీర్‌లో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోదారి ఆ పార్టీ దురుద్దేశం బయటపడిందని అమిత్‌షా శుక్రవారంనాడు ఒక ట్వీట్‌లో పేర్కన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు గుప్పించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలనే నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అని అమిత్‌షా ప్రశ్నించారు. 370వ అధికరణ, 35ఎను పునరుద్ధరిస్తామని ఎన్‌సీ గట్టిగా చెబుతోందని, కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను సమర్ధిస్తుందా? జమ్మూకశ్మీర్‌ను తిరిగి ఉగ్రవాదం, అంశాతి వైపు నెట్టేయాలనుకుంటోందా? అని మరో సూటి ప్రశ్న వేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019లో కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత, సమగ్రతకు ఈ చర్య తప్పనిసరి అని పేర్కొంది. పాకిస్థాన్‌తో చర్చలు జరపడంపై కాంగ్రెస్-ఎన్‌పీ కూటమి వైఖరిని కూడా అమిత్‌షా తన పోస్ట్‌లో ప్రశ్నించారు. ఇది జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. పాకిస్థాన్‌తో 'ఎల్ఓసీ ట్రేడ్'ను ప్రారంభించాలని నేషనల్ కాన్ఫరెన్స్ తీసుకున్న నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతిస్తారా? అని అమిత్‌షా మరో ప్రశ్న వేశారు.

## బెయిల్ కోసం కేజ్రీకి తప్పని ఎదురుచూపులు

(మొదటి తరువాయి)

5వ తేదీకి సుప్రీంకోర్టు శుక్రవారం వాయిదా వేసింది. దీంతో బెయిల్ కోసం కేజ్రీవాల్ మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. సీబీఐ అరెస్టును సవాలు చేస్తూ ఒక పిటిషన్, బెయిలు కోరుతూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ పిటిషన్లలో ఒక దానికి సీబీఐ తన స్పందన తెలియజేయగా, రెండో పిటిషన్‌కు స్పందన తెలియజేసేందుకు మరింత వ్యవధి కావాలని కోర్టును కోరింది. దీంతో రెండో పిటిషన్‌పై సీబీఐ సమాధానం సమర్పించేందుకు కోర్టు వారం రోజులు గడువు ఇచ్చింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గత మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. దీనికి ముందు 2023 ఫిబ్రవరిలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అవకతవకల ఆరోపణలపై సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది.కాగా, కీలకమైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 2025 ప్రథమార్థంలో జరగాల్సి ఉన్నాయి. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో 62 అసెంబ్లీ స్థానాల్లో 'ఆప్' విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ కేవలం 8 సీట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవకుండానే చతికిలపడింది.

## అనిల్ అంబానీపై సెబీ వేటు

(మొదటి తరువాయి)

శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ÷నాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబీ తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొంది.

## రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

(మొదటి తరువాయి)

ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా? అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు. జనాలకి దూరం అవుతానని సెక్యూరిటీ వద్దు అన్నానని కోదండరాం వెల్లడించారు.తనను లోక్ సభకు పోటీ చేయమని కేసీఆర్ అడిగారు. తాను నో చెప్పానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి సహకరిస్తామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు

(మొదటి తరువాయి)

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలు అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ తీసుకోనుంది. స్పీడ్ కింద చేర్చిన పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి సమీక్ష నిర్వహిస్తారు. దీని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. పట్టణాలు సహా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరు సమీక్షించుకుని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ఆన్‌లైన్ పోర్టల్ రూపొందిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను అందులో పొందుపరచాలి. ఏ గడువులోగా ఎంత పని జరుగు తుందనే నిర్ణీత కాల వ్యవధిని ఆయా విభాగాలు ఆన్ లైన్ పోర్టల్లో అప్డేట్ చేయాలి. ఎప్పటివరకు ఏయే పనులు పూర్తవుతాయనే అంచనాలను సైతం పోర్టల్‌లో ఉంచాలి. స్పీడ్ ప్రోగ్రామ్‌లోని 19 ప్రాజెక్టులు వివరాలు ఇలావున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్,శాటిలైట్ టౌన్ల అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరణ, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు,ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం, మహిళా శక్తి పథకం అమలు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం,రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి, ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం, 15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు ఏర్పాటు, హెల్త్ టూరిజం ప్రమోషన్, ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్, టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం, యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు వంటివి ఉన్నాయి.

తరంగాలు

# దత్తయపల్లి గ్రామంలో డ్రైడే ఫ్రైడే



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
దత్తాయపల్లి గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సూర్యప్రకాష్ వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల వచ్చే అనర్థాల గురించి మరియు ప్రస్తుతం డెంగ్యూ వైరల్ ఫీవర్ గురించి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మొత్తం మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి మనం ఆరోగ్యంగా ఉండాలి అనే వాటిపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ,ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి దత్తయ్యపల్లి గ్రామపంచాయతీ కారోబార్ స్వామి గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వంటశాల కు అదనంగా రేకుల షెడ్ నిర్మాణం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాలకు అదనంగా రేకుల షెడ్ నిర్మాణాన్ని పెద్ది సత్తయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉపాధ్యాయులు బిక్షం 16000/-ల రూపాయలు వెచ్చించి వేయించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న తెలిపినారు. దాతలు , పూర్వ విద్యార్థులు సహకరించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అమ్మ అధర్య పాఠశాల ఛైర్పర్సన్ సత్యలక్ష్మి ఉపాధ్యాయులు స్వామీ, రవి , వరప్రసాద్ , శ్రీనివాస చారి , అనురాధ , వెంకటేశంలు ఉన్నారు.

# మృతుడు సట్టు కనకేష్ కుటుంబాన్ని పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ సోదరుడు సట్టు కనకేష్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు మరియు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి . అంతేకాకుండా వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం రోజున పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఆలేరు దినేష్ గార్డెన్ లో మధు–శిరీషల వివాహనికి కొలనుపాకలో ఫంక్షన్ హాలులో రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ ఇంజ లక్ష్మీ–లక్ష్మయ్యల కుమార్తె వివాహనికీ హాజరైన తరువాత పెద్ద అంబర్ పేట నిదీ కన్వెన్షన్ లో మల్లారెడ్డి–సుప్రియ వివాహంలో పాల్గొన్నారు. నూతన వధువరులను అశీర్వధించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేని కరెంటు కోతలకు స్వస్తి పలకండి

**-ప్రజలకుజవాబుదారితనంగాలే ని లైన్ మెన్ ల పట్ల చర్య తీసుకోండి**
**-ట్రాన్స్ కో ఏఈ కి సిపిఐ విజ్ఞప్తి**
**-ఉద్యోగం ఇష్టం లేకపోతే రాజీనామా చేయండి**



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**
నేరేడుచర్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు అడ్డు అదుపు లేని కరెంటు కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని కరెంటు కోతలు నివారించేందుకు ట్రాన్స్కో ఏ ఈ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల విద్యుత్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... అసలే తీవ్రమైన ఉక్కపోత తో ప్రజలు అల్లాడుతున్నారని, విపరీతమైన దోమల వల్ల చికున్ గున్యా,, డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఓ పక్క ప్రభుత్వ దవాఖానాల్లో సరైన వైద్యం మందులు ల్యాబ్ లు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటే టెస్టుల పేరిట మందుల పేరిట వేలాది రూపాయలు రోగుల నుంచి దోపిడి చేస్తున్నారని మెడికల్ మాఫియా రింగ్ లా ఏర్పడి స్థానిక ఆర్ మ్ పి డాక్టర్ల ద్వారా పేషెంట్లను రప్పించుకుని వారి ఇల్లు, వళ్ళు గుల్ల చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు ముఖ్యంగా నేరేడుచర్ల పట్టణం మరియు పరిసర గ్రామాల్లో చిరుజల్లు పడినా గంటలకొద్దీ కరెంటు తీసివేస్తున్నారని, కొద్దిపాటి గాలి వీచినా కరెంటు కోతలు విధిస్తున్నారని, ఊర్లలో గాలి రాకుండా వర్షాకాలంలో జల్లులు పడకుండా ఉంటాయా అని ఆయన ప్రశ్నించారు అయినదానికి కానిదానికి చీటికిమాటికి కరెంటు కోతలు విధిస్తున్నారని, గత వారం రోజులుగా రోజుకు 20 నుంచి 25 సార్లు కరెంటు తీసివేస్తున్నారని, ముఖ్యంగా రాత్రి వేళలో కరెంటు పోతే తిరిగి ఎప్పుడోస్తుందో తెలియదని పరిస్థితి నేరేడుచర్లలో నెలకొని ఉన్నదని, జీతాలు తీసుకొని ప్రజలకు సర్వీసు అందించలేని ఉద్యోగులు ట్రాన్స్ఫర్ చేయించుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లాలని లేదా ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఆయన హితవు పలికారు కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న యువజన సమాఖ్య నాయకుడు కొండా నవీన్ పాల్గొన్నారు

# నారాయణపురం గ్రామములో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం



**తరంగాలు/పర్వతగిరి:**



శుక్రవారం రోజు జి రాంరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణధికారి, జిల్లా ప్రజా పరిషత్, వరంగల్ మరియు జిల్లా పంచాయతీ అధికారి,వరంగల్, మండలంలోని నారాయణపురం గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఫ్రైడే– డ్రై డే నిర్వహణను పరిశీలించి గ్రామ ప్రజలకు తగు సూచనలు చేసినారు. పాత కూలర్లు, వాడిపడేసిన కొబ్బరి చిప్పలు, పాత ప్లాస్టిక్ డ్రమ్ములు, కుండలు, గోలములు, పాత టైర్లు, నీటి నిలువలు కలిగిన పాత సామాన్ల నుండినీటిని పారపోసి డ్రైగా, పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామస్థాయి సిబ్బందికి మురుగు కాలువలలో మురుగునీరు నిలువ లేకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనిచో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయని వివరిస్తూ ముందస్తు చర్యలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం శంకర్ నాయక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పాక శ్రీనివాసులు మండల పంచాయతీ అధికారి, హారతి నాయబ్ తాహసిల్దార్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, డా రమాదేవి, పి డి ఎం ఓ రాజు, ఈసీ, ఏ.ఎస్. ఎం, అంగన్వాడీ టీచర్, వి.వో. ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# కురవి ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్**



**తరంగాలు -మహబూబాబాద్:**
ఇటీవల కురవి ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న గంద్రతి సతీష్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ప్రముఖ సామజిక వేత్త, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్యా బాలు నాయక్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్బంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూక్యా బాలు నాయక్ మాట్లాడుతూ కుల, మత,వర్గ,లింగ భేదాలు లేకుండా అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక కాలంలో యువత చెడు మార్గాల్లో ప్రయాణిస్తూ డ్రగ్స్, గంజాయి, మద్యం కు బానిసై ఉన్నత చదువులకు దూరం అవుతూ తల్లి దండ్రులకు తీవ్ర మైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేయాలన్నారు. అదే విదంగా తాగి వాహనం నడిపే వారిపై ఉక్కు పాదం మోపాలన్నారు. కురవి మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా మరియు నెర రహిత మండలంగా తీర్చి దిద్దలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వద్దుల ప్రశాంత్ రెడ్డి, బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు గుగులోతు వేణుగోపాల్ నాయక్, గ్లోబల్ పీస్ ఫౌండేషన్ సలహా దారులు భూక్యా సురేందర్ నాయక్, సంస్థ సభ్యులు భూక్యా సురేష్, యస్. కె. భాసిరుద్దిన్, రపురెడ్డి నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**-సత్వరమే టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలి**
**-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
వివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గ్రామీణ వికాస బ్యాంక్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీ ల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సఫియోద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన మార్గదర్శకాలను తక్షణమే సవరించాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి వాటిని పరిగణలోకి తీసుకోవద్దని అన్నారు. అదేవిధంగా రుణాలు పూర్తిగా చెల్లించిన వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా 31 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ పనులు మానుకొని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికల ద్వారా కాకుండా గ్రామ వేదికల ద్వారా రైతుల యొక్క టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేయాలన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేసిన తర్వాత వడ్డీ డబ్బులను రికవరీ చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈనెల 27న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రాజకీయాల కతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సిఐటియు మండల నాయకులు రచ్చ గోవర్ధన్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రైతులు పల్లెర్ల బుచ్చయ్య, వాకంటి మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, మాధ రవి, మత్స్యగిరి, పులిగిల్ల చంద్రయ్య, మర్రి సిద్దయ్య, వెంకటయ్య, సుజాత, కృష్ణమ్మ, లక్ష్మి, పద్మ, సత్తయ్య, కనకయ్య, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి






**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా**

**తరంగాలు /హన్మకొండ క్రైమ్:** మహిళలు, చిన్నారుల భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా జోన్లవారిగా పెండిరగ్ కేసులు, కేసు ప్రస్తుత స్థితిగతులు, కేసుల్లోని నిందితుల అరెస్టుకు గల జాప్యం మొదల్కెన వాటిపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగితెలుసుకున్నారు. వీటితో పాటు సమీక్షలో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసులు, ఫోక్సో, గంజాయి, సైబర్, దొంగతనాలు, రొడ్డు ప్రమాదాలు, ఎస్.సి.ఎస్టీ కేసులపై పోలీస్ కమిషనర్ సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ఉన్నతాధికారులు సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తు క్రింది స్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలని ప్రధానంగా మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వారికి తప్పకుండా శిక్షలు పడేవిధంగా అధికారులు న్కెపుణ్యంతొ దర్యాప్తు చేపట్టాలని, యువత తాత్కాలిక జల్సాల కొసం తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారని, తద్వారా నేరాలకు పాల్పడుతున్నారు. కావున స్టేషన్ అధికారులు స్టేషన్ పరిధిలో యువతకు దిశా నిర్ధేశం చేసేందుకు చోర చూపాలని. స్టేషన్ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయాల్సి బాధ్యత మనపై వుందని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలని, ముఖ్యంగా నేరాల కట్టడి కోసం సిసి కెమెరాల ఏర్పాటు పోలీస్ అధికారులు ప్రజలను ప్రోత్సహించాల్సి వుంటుందని. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా అధికారులు ప్రత్యేక చోరవ చూపడంతో పాటు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో తగు ముందస్తూ జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ట్రై సిటి పరిధిలో ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతి వేగంగా నడపడం, మైనర్ డ్రైవింగ్ కట్టడి చేయాలని, ఇందుకోసం ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకోవాల్సి వుంటుందని. సన్నిహిత నుండి ప్రతి ఫిర్యాదును స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టిన తగిన నివేదిక అందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సెంట్రల్, వెస్ట్‌జోన్ డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు, రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధ ప్రాతిపదిక కన పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు.శుక్రవారం మధిర మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్,ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి అర్జీల పరిష్కారం,ఓటరు జాబితా సవరణ పై రెవెన్యూ అధికారులతో మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సోమవారం స్వీకరించిన దరఖాస్తులు, ఆ వారంలోనే,శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి తెలుపాలన్నారు. ఓటరు జాబితా సవరణలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు.ఇంటింటి సర్వే పటిష్టంగా జరగాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో మధిర నియోజకవర్గ తహసీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**-గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**తరంగాలు న్యూస్ -నర్సింహుల పేట**
నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన దడిగల గుట్టయ్య కుటుంబానికి పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నిత్యవసరకులను గ్రామపార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్,మండల బీసీల అధ్యక్షులు గుండగాని గాని వెంకన్న, కొండ్రెడ్డి విజయ ఎల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఎల్లవేళలా మా కాంగ్రెస్ పార్టీ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, దుండి సారయ్య, కూజల సర్వీస్,ఎండి . యాకుబ్ జానీ, జంగం యాదగిరి, దొంతు ధనంజి వీరయ్య కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నా ఇల్లు అక్రమమైతే కూల్చేయండి

**-మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** బీఆర్ యస్ నేతలు తమపై బురదజల్లడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అయ్యారు.వారి పత్రికలు తనకు అక్రమంగా ఫామ్ హౌస్ ఉందని అది ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.వారి మీడియాలో అడ్డగోలు రాతలు రాస్తున్నారనీ,ఇది తగదనీ,నిజంగా నాకు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఇల్లు ఉంటె కూల్చి వేయమని నేనే మంత్రిగా హైడ్రాకు ఆదేశాలు ఇస్తున్నానని అన్నారు.బీఆర్ యస్ వాళ్ళే వెళ్లి కొలతలు వేసుకోవచ్చునని అన్నారు.గుడ్డ కాల్చి మీద వేయడం బీఆర్ యస్ నేతలకు అలవాటుగా మారిందని వారి తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి అన్నారు.ఇప్పటికైనా బుద్ధి మార్చుకొని సరిగా మెసులుకుంటే మంచిదని లేకపోతె ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో తనకు ఫామ్ హౌస్ ఉందని బీఆర్‌ఎస్ మీడియా బురద జల్లుతోందని, తన ఇల్లు అక్రమంగా ఉంటే వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారులకు బదులు బీఆర్‌ఎస్ వాళ్లే వెళ్లి కొలవాలని, అక్రమమని తేలితే కూల్చేసుకోండని కేటీఆర్, హరీశ్ రావులకు సవాల్ విసిరారు.హైడ్రాను తాము ఓ మంచి ఉద్దేశంతో తెచ్చామన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను అనుమతించేది లేదన్నారు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నామన్నారు. అవన్నీ గత ప్రభుత్వం హయాంలో జరిగిన నిర్మాణాలేనని విమర్శించారు. ఆయన శుక్రవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 100 రోజుల్లో 5 గ్యారెంటీలను అమలు చేశాం! ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందని, అయినప్పటికీ తాము హామీలు నెరవేర్చామన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.తాము ఇతర ఖర్చులను తగ్గించుకొని రుణమాఫీ చేశామన్నారు. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు మాఫీ చేశామన్నారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.18 వేల కోట్లు జమ అయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లోను మరో రూ.12 వేల కోట్లు త్వరలో వేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయడం లేదన్నారు. రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం రైతులను రెండుసార్లు మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కూడా కొందరికే రుణమాఫీ చేశారన్నారు. ప్రచారం కోసం గత ప్రభుత్వంలా వేల కోట్ల రూపాయలను వృథా చేయడం లేదన్నారు.ఉచిత విద్యుత్ కోసం 42 లక్షల దరఖాస్తులు మాత్రమే సక్రమంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. తప్పులను సవరించి మరో 7 లక్షల మందికి పైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ రాయితీ లబ్ధిదారుల సంఖ్య నిత్యం పెరుగుతోందన్నారు. దరఖాస్తుల్లో తప్పులు ఉంటే సవరణలు చేస్తున్నట్లు చెప్పారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి కొత్త ఆర్వోఆర్‌ను తీసుకువస్తున్నామన్నారు. ఇది దేశానికే రోల్ మోడల్ అన్నారు.

# పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ ట్రెండింగ్ లైసెన్సులతో భారీ మోసం

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేస్తూ భారీ మోసానికి పాల్పడుతున్న సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో చోటుచేసుకుంది. భారీ మోసాలకు పాల్పడుతున్న 9 మంది ముఠాను మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.శుక్రవారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం జంకు తండాలోని శ్రీ లక్ష్మీ మినీ ప్యాడి రైస్ మిల్ వద్ద రెండు వాహనాలలో పిడిఎస్ బియ్యం ఉన్నాయని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి విచారించి బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. రెండు వాహనాలలో 391 బస్తాలలో ఉన్న 200 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సీజ్ చేసి విచారణ చేసినట్లు తెలిపారు.మిల్లు యజమాని అయిన ధనావత్ నరేందర్ చిన్నచిన్న పిడిఎస్ అక్రమ వ్యాపారం చేసే వారి వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తాడు. ఆ బియ్యంను తన మిల్లులో పాలిష్ పట్టి నూకల గా మార్చి కొంతమంది



వ్యాపారుల ట్రేడింగ్ పేపర్లను ఉపయోగించి హైదరాబాద్ లో విక్రయిస్తాడు. హైదరాబాదులోని తను ఒప్పందం చేసుకున్న కంపెనీలకు విక్రయించగా వారు బేవరేజ్ కంపెనీలకు పంపిస్తారని విచారణలో తేలింది. ధనావత్ నరేందర్ అనే వ్యక్తి రమావత్ శ్రీను, ధీరావత్ సోనీ, ఊట్ల వెంకటేశ్వరరావు, పసుమర్తి నాగేశ్వరరావు, బీర్ల వెంకట్ రెడ్డి వద్ద నుంచి ఈ పిడిఎఫ్ ను కొనుగోలు చేశాడు. అదేవిధంగా ట్రేడింగ్ కంపెనీల లైసెన్సులు కలిగిన పోతుగంటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొమ్మన పట్టాభిరామయ్య అనే వ్యక్తుల వద్ద నుండి వారు ట్రేడింగ్ పేపర్లను తీసుకొని నూకలుగా మార్చిన పిడిఎఫ్ బియ్యాన్ని హైదరాబాద్ కు భారీ ఎత్తున తరలిస్తున్నాడు. కాగా 9 మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు డి.ఎస్.పి పేర్కొన్నాడు. మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ నరేష్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు,కానిస్టేబుల్స్ దశ్రు, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నాగయ్య, సైదయ్య, మహేష్, సైదా నాయక్, వెంకటేశ్వర్లు, హెూంగార్డు మురళి కలిసి నేరస్తులను పట్టుకున్నట్లు డిఎస్పి తెలిపారు.

## నేడే ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**తరంగాలు,ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు ఆలేరు ,బొమ్మలరామారం, రాజపేట ,తుర్కపల్లి, యాదగిరిగుట్ట, మోటకొండూర్ , గుండాల ,ఆత్మకూరు(ఎం) మండలంకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుంది. కావున లబ్ధిదారులు సకాలంలో వచ్చి చెక్కులు తీసుకోగలరు. మరియు ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,పార్టీ పట్టణ, మండల నాయకులు, ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ సెల్, మహిళా విభాగం, మరియు పార్టీ కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ పత్రికల వారికి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాలో పశు గణన పకడ్బందీగా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలో పశు గణనను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. 21వ జాతీయ పశుగణన ను పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 21వ అఖిల భారత పశు గణన 1 సెప్టెంబర్, 2024 నుండి 31 డిసెంబర్, 2024 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 589 గ్రామ పంచాయతీలలో, 4 పట్టణ ప్రాంతాలు కలిపి మొత్తం 999 ఆవాస ప్రాంతాల్లో సమగ్ర పశు గణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను 380 రెవెన్యూ గ్రామాలకు 150 మంది ఎన్యుమరేటర్లు, 40 మంది సూపర్వైజర్లను నియమించినట్లు అన్నారు. పశు గణన ఎంతో కీలకమైనదని, సమన్వయంతో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి, డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయాలన్నారు. పశువుల గణన సరైన ప్రణాళిక, పశుసంక్షేమ కార్యక్రమాలను రూపొందించడానికి,ఈ రంగంలో మరింత అభివృద్ధి ని సాధించడానికి ఈ ప్రధాన సమాచారం మూలమని అన్నారు. దీనివలన పూర్తి స్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు, పశువులకు సంబంధించిన మందులు ప్రభుత్వం సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాడి రైతులకు సంక్షేమ పథకాలు అమలుచేయడానికి ప్రభుత్వానికి ఖచ్చితమైన అవగాహన కల్గుతుందన్నారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకొని పశుగణన ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. బి. వేణుమనోహర రావు మాట్లాడుతూ,చివరి పశుగణన అంటే 20వ పశుగణన 2019 లో నిర్వహించినట్లు, వచ్చే సెప్టెంబర్ నుండి 21వ పశుగణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు,ఇతర పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు. పాడి రైతులు, గొర్రెలు,మేకల పెంపకందారులు ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డా.సుబ్బారావు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డేటా సేకరణ, పశుజాతులు,గణన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డా. రాధాకిషన్,డా.శ్రీరమణి,డా. అరుణ,డా.రాజు, పశు వైద్యులు,ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పసుపుతో అమ్మవారి చిత్రాన్ని రూపొందించడం రామరాజు స్వంతం




**గజ్వేల్ తరంగాలు**
శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మ వారి చిత్రాన్ని పసుపు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారికి పసుపు అంటే చాలా ఇష్టం అని అందుకే పసుపును మాత్రమే ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు.

# కంది వెంకట్ రాంరెడ్డి పుట్టినరోజు వేడులో పాల్గొన్న టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండూర్ మండలం నాచారిపేట గ్రామానివాసీ కంది వెంకట్ రాంరెడ్డి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని వారికి ఘనంగా శాలువా కప్పి శుభకాంక్షలు తెలిపిన టిజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, టీజేయు జిల్లా మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి, మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావుతో సమావేశంలో పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ సమస్యలను పరిష్కరిస్తాం.

## -జిల్లా కలెక్టర్ జితేష్ ,పాటిల్




**తరంగాలు /ప్రతినిధి /**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీలో అమలులో భాగంగా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వివరాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలవల్ల రుణమాఫీ జమ కాని రైతులు మొత్తం దరఖాస్తులు 5893 కాగా 4230 దరఖాస్తులను అప్డేట్ చేయడం జరిగిందని, ఈరోజు 1663 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని మండలాల్లో దరఖాస్తులు స్వీకరించినం.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## -మాజీ మంత్రి పువ్వాడ

## -పార్టీ ప్రమాదబీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన పువ్వాడ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం నగరం 14వ డివిజన్ కు చెందిన ఇసంపల్లి శ్రీనివాసరావు మార్బుల్ వర్కర్ గా పనిచేసుకుంటూ బిఆర్ఎస్ కార్యకర్తగా సభ్యత్వం తీసుకున్నాడు. అతను ఇటీవల మార్బుల్ పనిచేస్తూ కరంట్ షాక్ తగిలి మరణించాడు. ఆ కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా 2 లక్షల చెక్కును శ్రీనివాసరావు భార్య ఉపేంద్రమ్మ కి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల ప్రమాదబీమా కుటుంబానికి ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబాన్ని ఆదుకుంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని పార్టీ మనమందరికి అండగా ఉంటు0దని పువ్వాడ అన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు, డివిజన్ అధ్యక్షులు జానీ,ఎస్సి సెల్ రామనర్సయ్య, మైనారిటీ సెల్ దస్తగిరి, కోటి, నాగరాజు, అశోక్, సతీష్,వెంకన్న, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీని వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలి




**తరంగాలు /సంగెం**
అఖిలాభారత కిసాన్ ఫ్రిపరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్మండలంలోని అంబేద్కర్ సెంటర్ నుండి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, రుణమాఫీ చెయ్యని అధికారులను వెంటనే విచారణ చేసి సస్పెండ్ చేయాలని రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని నినాదాలు ఇస్తూ ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు వెళ్లి ఎంఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాక ఆఫీసుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒకపక్క బ్యాంకర్లు ఒకపక్క వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా రైతులకు ఇబ్బంది పెడుతున్నారు ప్రభుత్వం వెంటనే వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతులందరికీ రెండు లక్ష ల రూపాయలు వెంటనే వాళ్ళ అకౌంట్లో జమ చేయాలని కొత్త రుణాలు ఇచ్చి రైతాంగాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికే మూడు నెలలు అవుతుంది వ్యవసాయం మొదలుపెట్టి వానకాలం పంటలన్నీ పెట్టుబడి పెట్టి రుణమాఫీ కాక రైతులందరూ ప్రైవేటు వ్యక్తుల ద్వారా అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు ప్రభుత్వం వెంటనే ఈ రైతాంగాన్ని కాపాడాలని ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు వెంటనే ప్రకటించి వాళ్ళ అకౌంట్లో జమ చేసి రైతులను కాపాడి కొత్త రుణాలను ఇచ్చే విధంగా బ్యాంకర్లకు ప్రభుత్వ అధికారులకు చెప్పాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు చూడాలని కోరినారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతు సంఘం మండల కన్వీనర్ గోన రామచందర్, రైతు శ్రీనివాస్, ఎనబోతుల సాంబయ్య, మండల ఐలయ్య, జక్కా అశోక్, యారా సంపత్, దత్తు దూడయ్య, వడ్లకొండ పరుశరాములు, సోమిరెడ్డి రవి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్,మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మధిర నియోజకవర్గ మండలాల ఎంపిడిఓ లు,ఎంపిఓ లతో పారిశుద్ధ్యం పై సమావేశం నిర్వహించి,దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలు శుభ్రంగా వుండేలా, నీరు ఆగకుండా ప్రవహించేలా వుండేలా చూడాలన్నారు. ఖాళీ ప్లాట్లు, ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు,పొదలు శుభ్రం చేయాలని,నీటి నిల్వలు ఉంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. డెంగ్యూ, జ్వరాలు వచ్చిన చోట,వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని,అన్ని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ ఎంపిడిఓ లు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమ్మల్లోకి రావడానికి సహకరించాలి చేయాలి

## -మందకృష్ణ మాదిగ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావడానికి సహకరించాలని మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. దామోదర రాజనర్సింహ మాదిగ ప్రజాప్రతినిధుల బృందం ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో బృందం విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని త్వరలోనే అమలులోకి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మోత్కుపల్లి ఎమ్మెల్యేలు వేముల వీరేశం కాలే యాదయ్య,తోట లక్ష్మీ, కాంతారావు, డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ,మాజీ ఎంపీ పసునూరి దయాకర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పాల్గోన్నారు.

# వరంగల్ లో తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స వరంగల్ కే తలమానికం

**-ఏకశిలలో హాస్పిటల్ లో శస్త్ర చికిత్స విజయవంతం**
**-హాస్పిటల్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్**





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండలోని ఏకశిల (మ్యాక్స్ కేర్) హాస్పటల్లో తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం అయినట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్,చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం హాస్పీటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయపర్తి గ్రామానికి చెందిన గాదె విజయ్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గత మూడు సంవత్సరాలుగా డయాలసిస్ పై ఉన్నారు.ఏకశిల హాస్పిటల్ లోనే నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ నవీన్ కుమార్ ల సూచన మేరకు తన మిత్రుడు డయాలసిన్ టెక్నికల్ మేనేజర్ రమేష్ ప్రోద్బలంతో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స వేసుకోవాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. పేషెంటీ కు కిడ్నీ దానం చేయడానికి ఆయన భార్య ఉమాదేని నిర్ణయించుకున్న తరువాత భార్యాభర్తల ఇద్దరికీ వైద్య బృందం సునిశితంగా పరీక్షించిన తరువాత శస్త్ర చికిత్సకు వెళ్ళవచ్చని నిర్ణయించుకున్నామన్నారు.అనంతరం యూరాలజిస్ట్ లు డాక్టర్ ఎస్. జయరాం రెడ్డి,కాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ శివకుమార్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్, అనస్థీషియా డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స విజయవంతం చేశామని తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం కిడ్నీ దాత, గ్రహీతలు ఆరోగ్యంగా ఉన్నారని నెఫ్రాలజిస్టులు తెలిపారు.గాదే విజయ్ కుమార్ మాట్లాడుతూ... వరంగల్ లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరగడం గర్వకారణంగా ఉందన్నారు. ఈసందర్భంగా ఆయన డాక్టర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, డాక్టర్లు, వైద్య బృందం, హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట్ రెడ్డి.జనరల్ మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శామంతుల ను మర్యాదపూర్వకంగా కలిసిన యువజన సంఘం నాయకులు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా శామంతుల శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా శివనగర్ లోని పద్మశాలి సేవాసంఘం,పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శామంతుల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బూదారపు భాస్కర్, ప్రధాన కార్యదర్శి,ఆడెపు శ్యామ్ సుందర్,కోశాధికారి మాచర్ల కిషన్ ప్రతినిధులు చింతల సోమేశ్వర్, కుడికాల మనోహర్,సుధాకర్, సింగం శ్రీనివాస్,నీరాజ్,మచ్చున శ్రీధర్,వలుస రాజమల్లు,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో వరంగల్

**-విద్యార్థి యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించిన టైగర్ ఆర్ .కృష్ణయ్య. మహేష్,**




తరంగాలు/హైదరాబాదు/

తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు విద్యానగర్ బిసి భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, టైగర్ ఆర్ కృష్ణ, అన్న నేతృత్వంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ చేపట్టిన విద్యార్థి ,నిరుద్యోగ, సమస్యల పరిష్కారానికి హలో విద్యార్థి చలో వరంగల్ విద్యార్థి యుద్ధ భేరి మహాసభ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది, ప్రధానంగా ధరలకు అనుకూలంగా తక్షణమే సంక్షేమ హాస్టళ్లలో మెస్ చర్జీలు 1500 నుండి 4000 రూపాయలకు వెంటనే పెంచాలని ,మరియు సంక్షేమ హాస్టల్ లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రధానమైన అంశాలుగా టి ఎస్ ఎస్ ఏ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ డిమాండ్ దృష్టిలో పెట్టుకొని వరంగల్ లో నిర్వహించబోయే సభకు, టైగర్ ఆర్ కృష్ణ, అన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కార్యక్రమం తర్వాత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని టి ఎస్ ఎస్ ఏ, ఫౌండర్ కూరెళ్ళ మహేష్ ,సత్యం ,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ సమావేశంలో టి ఎస్ ఎస్ ఏ, రాష్ట్ర నాయకులు, గంధ మల్ల శ్రీనివాస్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, వీర్ల ప్రసాద్ ,రాష్ట్ర కోఆర్డినేటర్ కార్య సతీష్ ,రాష్ట్ర వత్ నారాయణ నాయక్ ,రాష్ట్ర కోశాధికారి ,యనమల ప్రవీణ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ నిర్మల ,సతీష్, హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ కూరల ఉదయ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, బి యోగేష్ ,హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, జి ఉదయ్ కుమార్, సిహెచ్ బాబు ,ఈ శివ, హైదరాబాద్ జిల్లా నాయకులు సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి ఓ విద్యారాణి, జూనియర్ అసిస్టెంట్, వెంకట్ పద్మ లను విధుల నుండి తొలిగించాలి

**-జోన్ -4 ఆఫీసర్ స్వరూప్ రాణి కి వినతిపత్రం.**
**-టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీ కృష్ణ**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ఆర్ సి ఓ విద్యారాణి,జూనియర్ అసిస్టెంట్,వెంకట్ పద్మ లను విధుల నుండి తొలిగించాలని జోన్ -4 ఆఫీసర్ స్వరూప్ రాణి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీ కృష్ణ మాట్లాడతూ...సి హెచ్.వెంకట పద్మ (జే ఏ టి ఎస్) జూనియర్ అసిస్టెంట్ & టైపిస్ట్ అనే పోస్ట్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా 2014 లో రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాయిన్ కావడం జరిగింది.కానీ ఫిబ్రవరి-2023 సంవత్సరంలో ప్రభుత్వ రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్ జాయిన్ కావడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగం ఉన్నా కూడా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నియమించిన సి హెచ్. వెంకట పద్మ ను,అలానే సూపరిండెంట్ పోస్టు లో వర్క్ చేస్తూ జూనియర్ అసిస్టెంట్ సాలరీ తీసుకోవడం గవర్నమెంట్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ కు పూర్తిగా విరుద్ధం. ఇదంతా ఓల్డ్ ఆర్ సి ఓ విద్యరాణి సహకారంతో జరిగింది.విద్య రాణి మొన్న జరిగిన ట్రాన్స్ఫర్ లో భాగంగా జూలై 28నాడు ఆర్ సి ఓ పదవి నుండి రిలీవ్ అయింది.జూలై -31నుండి ఆర్ సి ఓ విధానం ఎత్తివేస్తూ.. 2024 ఆగష్టు -01నుండి జోనల్ విధానం ఖమ్మం ఆఫీస్ గా జొన్-4 విధానం లో సాంఘిక సంక్షేమ సెక్రెటరీ అలుగు వర్షిని సెక్రెటరీ అమల్లోకి తీసుకొని రావడం జరిగింది,కానీ ఓల్డ్ ఆర్ సి ఓ విద్యారాణి పాత తేది మీద సి హెచ్. వెంకటపద్మ పేరు తో ఆర్డర్ కాపీ తీసి 2024 ఆగస్టు -08న రాయపర్తి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కి మెయిల్ లో పంపడం జరిగింది.అందులో సూపరింటెండెంట్ సంతకం గాని, ఆఫీస్ ముద్ర గాని లేదు.కేవలం వెంకట పద్మ కోసం దొంగ ఆర్డర్ కాపీ తీసారు.సిహెచ్.వెంకట పద్మ 2014 నుండి నేటి వరకు రాయపర్తి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఒక దశాబ్ద కాలంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కాండిడేట్ గా కొనసాగుతూ... ప్రభుత్వ ఉద్యోగుల ఉన్నప్పటికీ పద్మ అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమ దందాలు కొనసాగిస్తుంది. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఉద్యోగం లేనప్పటికీ కూడా విద్యరాణి హస్తంతో ఇన్ని రోజులు కొనసాగుతూ వస్తుంది.కావున అసలు జూనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ పోస్ట్ ఉన్నాక ఔట్ సోర్సింగ్ పోస్ట్ ఉండదు.కావున వెంటనే పై విషయంపై పూర్తిస్థాయి విచారణ చేసి తప్పుడు ఆర్డర్ కాఫీ తీసిన విద్యరాణి నీ అలాగే పోస్ట్ లేని దగ్గర ఉద్యోగం చేస్తున్న సిహెచ్.వెంకట పద్మ ను వెంటనే ఔట్ సోర్సింగ్ పోస్ట్ నుండి తొలగించాలని వరంగల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.జోనల్ -4ఆఫీసర్ స్వరూప రాణి కీ ఎంక్వయిరీ చేయమని అన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం మహానగర వైభవం

**-అన్యాక్రాంతాల్లో ఉన్న పార్క్ లకు పునఃవైభవం తీసుకువస్తాం...**
**-హైడ్రా తరహా మహానగరంలో డీసీపీ స్థాయి అధికారి**
**-పార్క్ ఆవరణాల్లో అసాంఘిక కలాపాలకు చోటు లేకుండా చూడాలి**
**-వసతి గృహం,ఆడిటోరియం,పార్క్ సుందరరీకరణ పనులకు భూమిపూజ**
**-పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని,ఎంపీ కావ్య,కూడా చైర్మన్ ఇనుగాల**





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ బాలసముద్రంలోని 30 వ డివిజన్ లో చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం రూ. 2 కోట్ల నిధులతో నిర్మించబోతున్న అంగవైకల్య పిల్లలకు వసతి గృహం, ఆడిటోరియం నిర్మాణం,పార్క్ సుందరీకరణ కోసం శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ,నిర్ణత సమయంలో అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నిర్మాణ చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించారు. పార్క్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా చెట్లను పరిరక్షించేలా ప్రణాళికలను ఉంచాలని కోరారు. పార్క ఆవరణ మొత్తం కలియాతిరిగి పరిశీలించారు,పార్క్ ఆవరణలో ఎపుగా పెరిగిన పిచ్చిమొక్కలను వెంటనే తీసేయలని అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. నిత్యం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే కనీస బాధ్యత మనపై ఉందని అన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ హైడ్రా తరహా అక్రమ కట్టడాల నిర్మలకు డీసీపి అధికారిని నియమించబోతున్నామని అన్నారు. తద్వారా పట్టణంలో ఖాబ్జాలకు గురైన పార్క్ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రయివేట్ స్థలాలకు విముక్తి కానుంది.మహానగరంలో ఉన్న భద్రకాళీ బండ్, పద్మక్షమ్మా గార్డెన్, ఏకాశీల పార్క్, పబ్లిక్ గార్డెన్ ఇతర పార్క్ ఆవరణలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ శాఖ వారికీ ఖచ్చితమైనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాలలను మనువాదులు అనడం దుర్మార్గపు మాటలు

**-ఖండించిన పేరం మల్లయ్య,కృష్ణ.**



తరంగలు /ఖమ్మం టౌన్ /

ఖమ్మం ఆగస్టు 23 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డిని కలిసిన మందకృష్ణ మాదిగ బ్యాచ్ మందకృష్ణ కలిసి ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయాలని కోరడం ఆర్టికల్ 341 రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణ రేవంత్ రెడ్డి అమలు చేస్తే మాలలు సత్తా ఏంటో చూపిస్తామని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు లో మాలలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపిస్తే సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా అమలు చేస్తానని అనడం అతిశయోక్తి కాదు ,మందకృష్ణ మాదిగ మాలలను మనువాదులు అని అనడం దుర్మార్గమైన చర్య అని ఉత్తర భారత దేశంలో భారత్ బంద్ విజయం విజయం కావడం తెలంగాణ ఆంధ్రాలో వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ విజయవంతాని చూసి ఓర్వలేక మాలలపై విషం చిమ్ముతున్నారని, మందకృష్ణ మాదిగ మీరు మనువాదులు, మనువాదులతో పొత్తు పెట్టుకుని ఓట్లు ఎవరికి వేశారో తెలుసుకొని మాట్లాడాలని మాలలపై మరొకసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని మాల మహానాడు ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య మందకృష్ణకు సవాల్ విసిరారు ,ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, కొట్టే నరేందర్, కొరివి నరేందర్, రాయల శ్రీను, కొప్పల ఉపేందర్ తదితరులు ఖండించారు.

# మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి హేయమైన చర్య

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్**
**-సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో చోటు చేసుకోవడం సిగ్గుచేటు అంటూ వ్యాఖ్యలు**



**జడ్చర్ల తరంగాలు**

రాష్ట్రంలో జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమవుతుందని, ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమే సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం నిదర్శనమని, ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని ఇది హేయమైన చర్య అని మహబూబ్నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ పేర్కొన్నారు. ధ్రువ శుక్రవారం మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొంటూ.. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా రాసే జర్నలిస్టులకు ఒకలా.. నిజాయితీగా వార్తలు సేకరించి ప్రచురించే మీడియా మిత్రుల పైన మరో విధంగా స్పందించడం దారుణమని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ చేశామని ప్రగల్భాల్ పలుకుతున్నారని, వాస్తవంగా సంపూర్ణంగా రుణమాఫీ చేసిన దాఖలాలు లేవే లేవని, 100 శాతానికి కనీసం 40% కూడా రుణమాఫీ చేయలేని, చేతకాని కాంగ్రెస్ సర్కార్ కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి ఘటన, దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బాలవర్ధన్ గౌడ్ హెచ్చరించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన




**కోటగిరి / పోతంగల్ తరంగాలు**

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం లో భాగంగా మండల కేంద్రంలో గల బాజిరెడ్డి కాలనీలో ఎల్ ఆర్ ఎస్ సంబంధిత భూముల దరఖాస్తులను ఎంపీడీవో చందర్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలించారు.మండల కేంద్రంలో 142 దరఖాస్తులు రాగా శుక్రవారం 11 దరఖాస్తులను పరిశీలించారు. వారి సంబంధిత వివరాలను తెలుసుకుని. నివేదిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ చంద్రకాంత్, ఆర్ ఐ సాయిలు,ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది నగేష్, దొరబాబు తదితరులు ఉన్నారు.

# క్షణాల్లో తప్పిన పెను ప్రమాదం

**-పిల్లవాడిపై గుంపుగా వీధి కుక్కల దాడి**
**-వీధి కుక్కల నుండి రక్షణ కావాలంటున్న గ్రామస్తులు**





**కోటగిరి / పోతంగల్ తరంగాలు**

వీధి కుక్కలు గుంపుగా స్వైర విహారం చేస్తున్న సంఘటనలు పెద్దలను సైతం భయభ్రాంతులను చేస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా రోడ్లపై దొరికిన వారిని దొరికినట్లు కరుస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. శుక్రవారం పోతంగల్ మండలంలోని హంగర్గఫారంలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న షేక్ జమీర్ (5) కు నాలుగు కుక్కలు గుంపుగా ఒకేసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. సంఘటనను గమనించిన పిల్లవాన్ని అమ్మమా వెంటనే రావడంతో క్షణాల్లో ప్రమాదం తప్పింది. చికిత్స నిమిత్తం కోటగిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వీధి కుక్కల బెడద నుంచి తమ పిల్లల్ని రక్షించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# 'బ్లాక్ డే'సందర్భంగా నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగస్తులు




**తరంగాలు వనపర్తి**

వనపర్తి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు శుక్రవారం 'బ్లాక్ డే' సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు.గత ప్రభుత్వం GO-28 ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు CPS విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజుకు నిరసనగా "బ్లాక్ డే " గా పరిగణిస్తూ ఉద్యోగస్తులు శుక్రవారం నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ డిస్టిక్ జనరల్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి

**-తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి**



**వనపర్తి తరంగాలు**

తపస్ పానగల్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని, కేజీబీవీ SSA ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్, పాన్గల్ మండల అధ్యక్షులు వీరశేఖరాచారి, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మండల కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**-బాలానగర్ శ్రీనివాస్ రెడ్డి సూచన**
**-జిల్లా కలెక్టర్ ఆదేశాల ఎస్సీ గురుకుల హాస్టల్ ను సందర్శించిన తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి**
**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసిల్దార్, ఇరిగేషన్ ఏఈ**





**బాలానగర్ తరంగాలు**

బాలానగర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బాలానగర్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం, సాయంత్రం సమయాల్లో బాలానగర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు సందర్శించడం జరిగిందని తెలిపారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక్షంగా చూసామని వెల్లడించారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది అన్నారు. ముఖ్యంగా తాగునీటి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మిషన్ ఏ ఈతో ఫోన్ ద్వారా చర్చించారు. అలాగే వర్షం కురిసినప్పుడు నిల్వ ఉండే నీటి వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ బాబురావుకు స్పష్టం చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ కిరణ్ రెడ్డి, ఇంచార్జ్ హాస్టల్ వార్డెన్ బాబురావు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల అవగాహన కలిగి ఉండాలి






**-ఫిజిక్స్ ఉపాధ్యాయడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి**

**షాద్ నగర్ తరంగాలు**

విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ డాక్టర్ వి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. చంద్రాయన్ -3 విజయవంతం అయిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆగస్టు 23వ తేదీని అంతరిక్ష దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. ఈ సందర్భంగా ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ బాల సుందరం డిఆర్డిఓ సైంటిస్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రాయన్-3 ప్రయోగం విజయవంతం కావడానికి విచ్చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు వాతావరణంలో వచ్చే మార్పులను టీవీ రేడియో మొబైల్ ఫోన్స్ రాడార్ వంటి ఉపగ్రహాల నుండి వచ్చేసి సిగ్నల్స్ ఆధారంగా పనిచేస్తాయని వివరించారు ఆయనకు చదువు నేర్పిన ఉపాధ్యాయురాలు మొదటిసారిగా అంతరిక్షంలోకి అడుగుపెట్టిన రాకేష్ శర్మ తల్లి అని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా సైన్స్ పట్ల అభిరుచిని కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు వ్యాసరచన నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి శ్రీను నాయుడు విష్ణువర్ధన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో నారాయణ,శ్రీ చైతన్య కళాశాలలను రద్దు చేయాలి

**-పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు,పొడపంగి నాగరాజు డిమాండ్**




**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నారాయణ శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భువనగిరి మధు బోనగిరి మధు,పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలో రోజుకో విద్యార్థి బలం మరణం పాలవుతున్నారు అయినా అధికారులు పట్టించుకోవడం లేదు ఒకపక్క ఫీజుల దోపిడీ కొనసాగిస్తూ మరోపక్క విద్యార్థి ఆత్మహత్యలకు కారణం అవుతున్న ఈ రెండు కార్పొరేట్ కళాశాలను రద్దు చేసేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు అలాగే స్తోమతకు మించే విధంగా సౌకర్యాలు తక్కువ ఫీజులు ఎక్కువ అనే నినాదంతో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర శ్రమను జలగల వలె పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారుల,రాజకీయ నాయకుల అండదండలతో ఒక బ్రాంచ్ కి పర్మిషన్ తీసుకొని దానికి అనుబంధంగా 5 లేదా 6 బ్రాంచ్లను కొనసాగిస్తూ ఇస్తాను సారంగా విద్యా వ్యాపారం కొనసాగిస్తున్నారు తక్షణమే అనుమతులేని కళాశాలలను రద్దు చేయాలని ఈ కళాశాలలో మరణించిన విద్యార్థుల మరణాలపై సిబిఐతో విచారణ చేపించి యాజమాన్యాలపై కేసు నమోదు చేయాలని పి.డి.ఎస్.యు డిమాండ్ చేస్తుంది. 2009 విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ 25% పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ దాన్ని విస్మరించి ,కాలేజీలకు వచ్చే ప్రాఫిట్ లో 70% నిధులను విద్యాభివృద్ధికి కేటాయించాల్సింది పోయి డబ్బులు దండుకోవడమే పనిగా అరకొర వసతులతో కార్పొరేట్ పేరుతో,డిజి స్కూల్ పేరుతో, ఈ టెక్నో ,టెక్నో స్కూల్ పేరుతో ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ చేస్తున్నటువంటి ఈ కళాశాలపై ఈడి కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కూడా సరిగా కట్టకుండా దొంగ లెక్కలు చూపించే ఈ కాలేజీలపై చర్యలు చేపట్టాలని పి.డి.ఎస్.యు డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో ఈ కాలేజీలను రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామని

# కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం





**ఆమనగల్లు తరంగాలు**
ఆమనగల్లు పట్టణ కేందంలోని సురసముద్రం కట్టపై వెలసిన శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు కట్ట మైసమ్మ దేవాలయ ఛైర్మెన్ బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో విగ్రహా ప్రతిష్టామహొూత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను శ్రీ సద్గురు శంకరి అగోరి మాత మహా గాయత్రి ఉపాసకుటి నారాయణ ప్రత్యంగిరా దేవి వ్యవస్థాపకులు పెద్దారికట్ల వేదపండితులు బాల బ్రహ్మాచార్యులు, బసవేశ్వర శాస్త్రి, నాగరాజు వేదమంత్రాల మధ్య పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, ఎండు మిర్చిలతో మహాదేవి హొూమం, క్షీరాధివాసం, పంచగవ్యాధివాసం జలాధివాసం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ జాతీయ బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,మున్సిపల్ ఛైర్మెన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మెన్ దుర్గయ్య, కౌన్సిలర్లు మరియు టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, చావ దనుంజయ్య, పాపిశెట్టి రాము, కమిటీ సభ్యులు మొక్తాల అంజయ్య, తట్టేపల్లి వెంకటయ్య, ఎర్రవోలు రాజు, ఎర్రవోలు శ్రీను కెకె, ఎర్రవోలు మహేష్, బొల్లు శివ, గంజి వెంకటయ్య, యాట మల్లేష్, మొక్తాల చిన్నా వెంకటయ్య, బోల్లు రమేష్, ఎం. మహేష్, మద్దురి శ్రీశైలం, మద్దురి నరేష్, ఊరటి వెంకటయ్య, మొక్తాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలుకునూరి తులసి రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేటకు చెందిన పలుకునూరి తులసి రెడ్డి యూరప్కాండాలోని ఎత్తైన మౌంటెన్ పర్వతాన్ని అధిరోహించాడు ఈనెల 11 వ తారీఖున శిఖరం ఎక్కడం ప్రారంభించిన తులసి రెడ్డి ఈనెల 15వ యూరప్ ఖండాల్లోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించాడు లక్ష్యాన్ని నాలుగు రోజుల్లోనూ చేరుకున్నట్లు తెలిపాడు దీని ఎత్తు 5642 మీటర్ ఉంటుందని వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ ఆగస్టు 15న అక్కడ జాతీయ పథకాన్ని చేత పట్టుకొని జై భారత్ అని నినాదాలు చేసినట్లు పేర్కొన్నారు. తులసి రెడ్డి గత ఏడాది అక్టోబర్లో పర్వతాన్ని అధిరోహించారు ఈ విషయాన్ని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వారిని కలిసి షాల్వాతో సత్కరించి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, నవీన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కడ్తాల్ మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలి

**– బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్**



**కడ్తాల్ తరంగాలు**
కడ్తాల్ మండల కేంద్రము కడ్తాల్ గ్రామములో నివాసముంటున్న సిద్దిగారి జంగయ్య మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు తెలంగాణబి సి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ వారికి పూల మాలతో ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారికి ఏ ఆపద వచ్చిన మేము అన్ని విధాలా ఆదుకుంటాం అని వారిలో మనో ధైర్యాన్ని ఇచ్చారు. కడ్తాల్ ఇంత పెద్ద మండల కేంద్రము పట్టణ కేంద్రము వాణిజ్య పరంగా సమాజికంగా ఆర్థింగా అభివృద్ధి చెందుతున్న ఇక్కడ ప్రజలకు కనీసం వైద్యం అందక ఎంతో మంది గ్రామ మండల పరిసర ప్రాంత ప్రజలు చనిపోతున్నారు. ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ, కి దృష్టికి తీసుకుపోయి కడ్తాల్ మండల కేంద్రములో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చెయ్యాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పరి వెంకటయ్య, కంబాల వెంకటేష్, సిద్ది రమేష్ , యువకులు కంబాల అంజి, పొతగల్ల మహేష్, పొతగల్ల మురళి , అంజి , తుప్పరి వెంకటేష్ , సిద్దిగారి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాశ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**హయత్ నగర్ తరంగాలు**
రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ లోని బచ్‌పన్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం పిల్లల కలా నైపుణ్యాలను ఉపాధ్యాయులు అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని డైరెక్టర్ కోరారు.

## కూకట్ పల్లి పోలీసులు అదుపులో యూట్యూబర్ వంశీ



**కూకట్పల్లి తరంగాలు**
కూకట్ పల్లి, కే.పి.హెచ్.బి కాలనీ, సనత్ నగర్ రోడ్ల పై డబ్బులు విసిరేస్తూ రిల్స్ చేస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్న కూకట్ పల్లి పోలీసులు కే.పి.హెచ్.బి కాలనీ రోడ్డు నెంబర్ 1లో, కూకట్ పల్లి, సనత్ నగర్ ప్రాంతాలలో రద్దిగా ఉండే ప్రదేశలలో బైక్ మీద నుండి ఆకాశంలోకి డబ్బులు విసిరేస్తూ వీడియోలు తీసి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసి ఇంస్టాగ్రామ్ లో అప్లోడ్ చేస్తున్న యువకులు..డబ్బుల కోసం రోడ్ల మీద జనాలు ఎగబడడం తో తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కొన్న వాహనదారులు... ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చేస్తున్న వంశీ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న కూకట్ పల్లీ సి.ఐ ముత్తు ఇప్పటికే వంశీ పైన పలు కేసులుఉన్నట్లు సమాచారం.

## రూ.1,450 తో మెట్రో డీలక్స్ మంత్లి బస్సు పాస్

**హైదరాబాద్ తరంగాలు**
ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు మరోసారి మెట్రో డీలక్స్ మంత్లీ బస్‌పాస్‌ను ప్రవేశపెట్టినట్టు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.రూ.1,450 చెల్లించి మెట్రో డీలక్స్, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఇ–మెట్రో ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ), సిటీ ఆర్డినరీల్లో ప్రయాణించ వచ్చు. రూ.5 వేలతో పుష్పక్ ఏసీ, రూ.1900తో గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ, రూ.1300తో మెట్రో ఎక్స్‌ప్రెస్, రూ.1150తో సిటీ ఆర్డినరీ బస్‌పాస్‌లు, అలాగే పుష్పక్ రూట్ పాసులు అందుబాటులో ఉంటాయి. జోన్‌లోని అన్ని బస్సు పాస్ కేంద్రాల్లో ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి 8.15 గంటల వరకు పాస్‌లు జారీ చేస్తామన్నారు. వివరాలకు 8008204216.

## పర్యావరణ హితం కోసం విద్యుత్ వాహనాలు



**అమనగల్లు తరంగాలు**
ఈ కాలంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరి అయిందని... భవిష్యత్ ఈ వాహనాలదేనని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో (ఎడిఎంఎస్) అబ్దుల్ ఖాదర్ జిలాని ఎలక్ట్రికల్ షోరూమ్ ను మత గురువు అబేద్ పీర్, రాష్ట నాయకులు బాలాజీ సింగ్, పిసిసి సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్ తో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా షోరూం ప్రొపెటర్ అబ్దుల్ ఖాదర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ కాలంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరి అయిందన్నారు. అందులో భాగమే నేడు మనం ప్రారంభించుకుంటున్న విద్యుత్ వాహనాల ప్రదర్శన అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచానికి పర్యావరణ కాలుష్యం చాలెంజ్ గా మారిన నేపథ్యంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పని సరైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పూల మానయ్య, మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, ఎస్ఐ వెంకటేష్, పాపిశెట్టి రాము, జిల్లా నాయకులు ఎంఎ ఖలీల్, ధనుంజయ, వస్పూల శ్రీశైలం, అబ్దుల్ ఖాదర్, ఆలీం, బాబా, వస్పూల శ్రీకాంత్, నాజర్, శేఖర్ గౌడ్, జలాల్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

**–సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**




**హన్మకొండ తరంగాలు**
హన్మకొండ లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మేడ్చల్ జిల్లా తరపున పార్టీ రిపోర్ట్ ను ప్రవేశపెడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్నీ బీజేపీ నాయకులు వక్రీకరిస్తూ కేవలం సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే వచ్చిందని ప్రచారం చేస్తున్నారని కానీ పటేల్ సైన్యం కమ్యూనిస్టులను చంపి రజాకార్ల నాయకుడు కాశిం రాజ్వి పాకిస్తాన్ పరిపోయేలా చేసి,నిజాం తెలంగాణ ప్రజలను హింసించి,బట్టలు విప్పి బతుకమ్మ ఆడించిండు అని ప్రచారం చేస్తు,ఆ నిజాం ను దేశ్ ప్రముక్కగా పదవి ఇచ్చి,పారితోషకం ఇచ్చి న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎలా తెలంగాణ ప్రజలకు న్యాయం చేసారని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి 4500 మంది కార్యకర్తల బలిదానాలు ఇచ్చి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కె ఉందన్నారు. నేటికి తెలంగాణ పలు జిల్లాల్లో వీరులను స్మరించుకుంటారని ఈ విషయాన్ని ప్రజల్లోకి వెళ్లేలా సాయుధ పోరాట వారోత్సవాలను మరింత ఉత్సాహంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి నారాయణ,మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గార్లు పాల్గొన్నారు.

## ఏమైంది ఏకలకాల రుణ మాఫి గంగవరం



**వనపర్తి తరంగాలు**
ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చేయడానికి ఏమైందని ప్రశ్నించారు వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి. ప్రభుత్వము అనాలోచిత నిర్ణయాలతో కాలయాపన చేస్తుందని, రైతులను లేనిపోని ఆందోళనకు గురి చేస్తుందని, ఉద్దేశపూర్వకమైనటువంటి ఆంక్షలు విధిస్తూ ఆందోళనకు గురి చేసిందని ఆయన అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిజినెస్

## సరికొత్త లుక్లో టీవీఎస్ జుపిటర్..
## టాప్ క్లాస్ ఫీచర్స్.. ధర కూడా చాలా తక్కువే..!



మన దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లలో టీవీఎస్ జుపిటర్ ఒకటి. మన భారతీయ ఆటోమార్కెట్లో టీవీఎస్ జుపిటర్ కు ఫ్యామిలీ వర్గాల నుంచి మంచి డిమాండే ఉంది. ఈ స్కూటర్ ను తొలుత 2013లో మార్కెట్లోకి తీసుకొచ్చారు. హెూండా నుంచి అందుబాటులో ఉన్న యాక్టివాకు గట్టి పోటినిచ్చి నిలబడిన ఏకైక స్కూటర్ ఇదేనని మార్కెట్ వర్గాలు సైతం చెబుతుంటాయి. కాగా ఈ జుపిటర్ కొత్త మోడల్ ఇప్పుడు మన దేశంలో లాంచ్ అయ్యింది. 2024 టీవీఎస్ జుపిటర్ 110 పేరుతో దీనిని తీసుకొచ్చారు. దీని ధర రూ. 73,700(ఎక్స్ షోరూం) నుంచి ప్రారంభమవుతుంది.

**-సరికొత్త డిజైన్..**

ఈ కొత్త మోడల్ ప్రధానంగా చెప్పాల్సిందే డిజైన్ గురించే. 2024 టీవీఎస్ జుపిటర్ 110లో డిజైన్ పరంగా చాలా మార్పులు చేశారు. చూడగానే ఆకట్టుకునే విధంగా రూపొందించారు. ముందు వైపు ఎల్ఈడీ లైట్ బార్ టర్న్ ఇండికేటర్లతో కలిపి ఉంటుంది. ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ ను కొత్త కలర్ స్కీమ్లో తీసుకొచ్చారు. స్కూటర్ వెనుకవైపు ఎల్ఈడీ టైల్ ల్యాంప్, టర్న్ ఇండికేటర్లతో వస్తుంది. అలాగే త్వరగా స్క్రాచ్ లు పడకుండా ఉండేందుకు గ్లాస్ బ్లాక్ ప్లాస్టిక్ ను బండికి కవరప్ గా వాడింది. సీటుగా పాతదాని కన్నా కొంచెం పెద్దదిగా ఉంటుందని టీవీఎస్ పేర్కొంది.

**-ఫీచర్లు ఇవి..**

టీవీఎస్ మోటార్ కంపెనీ కొత్త జుపిటర్ లో కొన్ని ప్రత్యేకమైన ఫీచర్లను పరిచయం చేసింది. సీటుకింద రెండు హెల్మెట్లు పెట్టుకునేంత స్థలం అందిస్తోంది. అక్కడే మొబైల్ కోసం యూఎస్బీ పోర్టు, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ ఫిల్లర్, ఎల్ఈడీ లైటు ఉంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటుంది. అత్యవసర స్టాప్ సిగ్నల్ ఉంటుంది. ఆటో కట్ టర్న్ ఇండికేటర్స్ ఉంటాయి. వాయిస్ కమాండ్స్ హజార్డ్ ల్యాంప్స్, ఫాలోమీ హెడ్ ల్యాంప్స్ వంటి అదనపు ఫీచర్లు కూడా ఉంటాయి.

## ఆ బ్యాంకుల్లో కార్ల లోన్లపై బంపర్ ఆఫర్లు..
## ఇక కార్లకొనుగోదారులకు పండగే..!

పండగల సీజన్ వచ్చేసింది. వినాయక చవితి, విజయదశమి, దీపావళితో సందడి మొదలుకానుంది. ఈ పండగ సమయంలో ప్రతి ఒక్కరూ కొత్త వస్తువులను కొనటానికి ప్రణాళిక వేసుకుంటారు. ముఖ్యంగా మోటారు సైకిళ్లు, కార్లను కొనుగోలు చేయడానికి ఇదే మంచి సమయం. ఈ పండగల సీజన్ లో కార్ల కంపెనీలు వివిధ రకాల ఆపర్లను ప్రకటిస్తాయి. కొత్త వస్తువులను కొనుగోలు చేసి పండగ ఆనందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకులు సైతం తమ ఖాతాదారులకు శుభవార్త చెప్పాయి. కొత్త కార్లను కొనుగోలు చేయడానికి తక్కువ వడ్డీ రేట్లకే రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఐదేళ్ల కాలపరిమితితో రూ.ఐదు లక్షల రుణాన్ని 8.45 నుంచి 9 శాతం వడ్డీకి అందజేస్తున్నాయి. కొత్త కారు కొనుగోలు కోసం వివిధ బ్యాంకులు రుణాలను మంజూరు చేస్తాయి. ఐదేళ్ల కాలపరిమితికి రూ.ఐదు లక్షలను అందిస్తున్నాయి. ఆగస్టు 14వ తేదీ నాటికి కారు రుణాలపై బ్యాంకులు వసూలు చేస్తున్న వడ్డీరేట్లు ఎలా ఉన్నాయో? ఓ లుక్కేద్దాం.



**-కారు లోన్లపై వడ్డీరేట్లు ఇలా**

-యూకో బ్యాంకు కారు లోన్ పై 8.45 శాతం వడ్డీ వసూలు చేస్తుంది. నెలవారీ ఈఎంఐ రూ.10,246 చెల్లించాలి.

-యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కొత్త కార్ల రుణాలపై 8.7 శాతం వడ్డీ విధిస్తున్నాయి. రుణగ్రహీతలు ప్రతినెలా రూ.10,307 చొప్పున వాయిదా చెల్లించాలి.

-పంజాబ్ నేషనల్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్ లు ఇస్తున్న రుణాలపై 8.75 శాతం వడ్డీ ఉంటుంది. ప్రతినెలా ఈఎంఐగా రూ.10,319 చొప్పున చెల్లించాలి.

-ఐడీబీఐ బ్యాంక్ లో కారు రుణానికి 8.8 శాతం వడ్డీ వసూలు చేస్తారు. నెలవారీ వాయిదా రూ. 10,331 ఉంటుంది.

-బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ లు 8.85 శాతం వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఈఎంఐగా రూ. 10,343 చెల్లించాల్సి ఉంటుంది.

-బ్యాంక్ ఆఫ్ బరోడాలో కొత్త కార్ లోన్పై 8.90 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తారు. ఇక్కడ రూ. 10,355 చొప్పున ఈఎంఐ కట్టాలి.

-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు రుణాలపై 8.95 శాతం వడ్డీ రేటు ఉంటుంది. ప్రతినెలా రూ. 10,367 వాయిదా చెల్లించాల్సి ఉంటుంది.

## లాంచ్కు ముందు ఐఫోన్ 16 సిరీస్
### కెమెరా స్పెసిఫికేషన్స్ లీక్

ఐఫోన్ 16 సిరీస్ సెప్టెంబర్లో రానుండగా, లాంఛ్కు కొద్దివారాల ముందు ఫోన్ కెమెరా స్పెసిఫికేషన్స్ లీక్ అయ్యాయి. సెప్టెంబర్ 10న ఐఫోన్ 16 సిరీస్ గ్లోబల్ లాంఛ్కు యాపిల్ సన్నద్ధమవుతున్నదనే వార్తల మధ్య ఐఫోన్ 16 స్మార్ట్ఫోన్ల కెమెరా ఫీచర్లు ఇవేనంటూ లీక్లు గుప్పుమన్నాయి. కెమెరా స్పెసిఫికేషన్స్లో యాపిల్ భారీ మార్పులు చేపట్టిందని చెబుతున్నారు. అధిక రిజల్యూషన్తో కూడిన అల్ట్రా వైడ్ కెమెరా, క్యాప్చర్ బటన్ సహా పలు మార్పులు ఉంటాయని యాపిల్ఇన్సైడర్ రిపోర్ట్ తెలిపింది. న్యూ ఐఫోన్ 16 సిరీస్ ఇమేజ్ల కోసం న్యూ ఫార్మాట్ను వినియోగిస్తోందని ఈ రిపోర్ట్ పేర్కొంది. జెపెగ్-



ఎక్స్ఎల్ అని ఈ న్యూ ఫార్మాట్ను పిలుస్తారు. ఇక ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్ బ్యాక్ ప్యానెల్లో డ్యూయల్ కెమెరా సెటప్ కలిగిఉంటాయని చెబుతున్నారు. 1 x, 2x జూమ్ సామర్ధ్యాలతో ప్రైమరీ వైడ్యాంగిల్ లెన్స్తో కెమెరా సెటప్ ఉంటుంది. దీంతోపాటు విస్తృతమైన సీన్స్ను క్యాప్చర్ చేసేందుకు 0.5 x జూమ్తో సెకండరీ అల్ట్రా వైడ్ లెన్స్ ఉంటాయి. అంతకుముందు ఐఫోన్ 11 పోలిన కెమెరాలు వర్టికల్గా ప్లేస్ చేస్తారని అంతకుముందు ఈ ఫోన్ డిజైన్ లీక్లు వెల్లడించాయి. ఇక ఐఫోన్ 16 సిరీస్లోని అన్ని డివైజ్లకు క్యాప్చర్ బటన్ ఫీచర్ ఉంటుందని చెబుతున్నారు. మొబైల్ ఫొటోగ్రఫీలో ఐఫోన్ 16 ప్రొను మెరుగైన సామర్ధ్యంతో కూడిన డివైజ్గా డిజైన్ చేసే క్రమంలో డెడికేటెడ్ క్యాప్చర్ బటన్, యాక్షన్ బటన్లను జోడించాలని యాపిల్ యోచిస్తోంది. ఫోకస్, జూమ్ లెవెల్స్ను అడ్జట్ చేసేందుకు క్విక్ బటన్ యూజర్లను అనుమతిస్తుంది.

## ఆర్సీబీ కెప్టెన్గా విరాట్ కోహ్లీ!


ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సిద్ధమవుతోంది. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఓ అవగాహనకు వచ్చిన ఆర్సీబీ.. మెగా వేలంలో అనుసరించాల్సిన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ నేతృత్వంలోని ఆర్సీబీ.. అప్కమింగ్ సీజన్ కోసం అన్ని విధాల సమాయత్తమవుతోంది. మరోవైపు బీసీసీఐ కూడా మెగా వేలం నిర్వహించడంపై ఫోకస్ పెట్టింది. రిటెన్షన్ పాలసీని రూపొందించే పనిలో నిమగ్నమైన బీసీసీఐ.. ఇప్పటికే 10 ఫ్రాంచైజీల సలహాలు, సూచనలను స్వీకరించింది. ఈ ఏడాది డిసెంబర్లో మెగా వేలం జరిగే అవకాశం ఉంది. మెగా వేలం రూల్స్ ప్రకారం గరిష్టంగా నాలుగు నుంచి ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. అయితే మెగా వేలానికి ముందు ఆర్సీబీకి కొత్త కెప్టెన్ను ఎంచుకునే పరిస్థితి ఏర్పడింది. విరాట్ కోహ్లీ తర్వాత ఆర్సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన ఫాఫ్ డుప్లెసిస్ను మళ్లీ రిటైన్ చేసుకునే అవకాశం లేదు. మరో మూడేళ్ల వరకు మెగా వేలం జరగదు. ఈ పరిస్థితుల్లో 40 ఏళ్ల వయసున్న ఫాఫ్ డుప్లెసిస్ను రిటైన్ చేసుకొని ఆర్సీబీ రిస్క్



చేయలేదు. ఒకవేళ రిటైన్ చేసుకున్న అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయి. వేలంలో ఓ భారత స్టార్ ప్లేయర్ను కొనుగోలు చేసి అతన్ని సారథిగా ఎంపిక చేయాలనేది ఆర్సీబీ ఆలోచనగా తెలుస్తోంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ సారథిగా ఉన్న కేఎల్ రాహుల్లను ఆర్సీబీ టార్గెట్ చేసినట్లు సమాచారం. వీరందరి కంటే.. విరాట్ కోహ్లీకి మళ్లీ సారథ్య బాధ్యతలు అప్పగించి.. తద్వారా జట్టుకు అవసరమైన ఆటగాళ్లను కొనుగోలు చేస్తే బాగుంటుందని ఫ్రాంచైజీ ఓనర్లు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మళ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు విరాట్ కోహ్లీ సుముఖంగా లేకున్నా.. అతన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆర్సీబీ వర్గాలు పేర్కొన్నాయి. జట్టు కోసం ఏదైనా చేసేందుకు విరాట్ కోహ్లీ రెడీగా ఉంటాడు. ఆ కోణంలోనే విరాట్ కోహ్లీని మళ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టేలా ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా విరాట్ కోహ్లీ మళ్లీ ఆర్సీబీ సారథ్య బాధ్యతలు చేపడితే ఆ జట్టు అభిమానుల సంతోషానికి హద్దే ఉండదు. ఇప్పటికే అభిమానులు.. కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోహ్లీని కోరుతున్నారు.ప్రస్తుతం లండన్లో ఉన్న విరాట్ కోహ్లీ.. విశ్రాంతి సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నాడు. సెప్టెంబర్లో బంగ్లాదేశ్తో జరిగే రెండు టెస్టుల సిరీస్తో మళ్లీ కోహ్లీ బ్యాట్ పట్టనున్నాడు.

# స్పోర్ట్స్


## చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా..



భారత స్టార్ జావెలియన్ త్రోయర్, గోల్డెన్ భాయ్ నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించాడు. అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన తొలి భారత నాన్ క్రికెటర్గా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్ 2020లో బంగారు పతకం సాధించి అందరి దృష్టిని ఆకర్షించిన నీరజ్ చోప్రా.. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్ 2024లో రజత పతకం సాధించాడు. దాంతో నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగింది. భారత్లో క్రికెటర్ల తర్వాత అత్యంత ఆదరణ కలిగిన క్రీడాకారుడిగా కూడా నీరజ్ చోప్రా తెలిపాడు. ఓ బిజినెస్ వెబ్సైట్ లెక్కల ప్రకారం నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ 330 కోట్లు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ రూ.87 కోట్లు పెరగడం విశేషం. ఈ క్రమంలో అతను టీమిండియా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యాను అధిగమించాడు. పారిస్ ఒలింపిక్స్లో రెండు కాంస్య పతకాలు సాధించిన మను భాకర్.. బ్రాండ్ వాల్యూ కూడా బాగానే పెరిగింది. ఇప్పటికే ఆమెను 40 సంస్థలు తమ బ్రాండ్ అంబాసిడర్గా నియమించుకునేందుకు అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. ఒలింపిక్స్ ముందు ఒక ఎండార్స్ మెంట్కు ఏడాదికి రూ. 25 లక్షలు తీసుకునే మను భాకర్.. ప్రస్తుతం రూ. 1.5 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం భారత్లో అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన క్రీడాకారుడిగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతని బ్రాండ్ వాల్యూ 227.9 మిలియన్ డాలర్లుగా ఉంది. కోహ్లీ తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ 95.8 మిలియన్ డాలర్లు, సచిన్ టెండూల్కర్ 91.3 మిలియన్ డాలర్లు, రోహిత్ శర్మ రూ. 41 మిలియన్ డాలర్లు తర్వాతి స్థానంలో ఉన్నారు. లుసానె డైమండ్ లీగ్ 2024లో నీరజ్ చోప్రా సత్తా చాటాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరి రెండో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్లో నీరజ్ చోప్రాకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అయితే ఈ టోర్నీలోనూ అతని 90 మీటర్ల కల నెరవేరలేదు. గ్రెనెడా జావెలిన్ త్రోయర్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించాడు. జర్మన్ ప్లేయర్ వెబర్ జులియన్ 87.08 మీటర్లతో మూడో స్థానాన్ని పొందాడు. పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్, పాకిస్థాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఈ టోర్నీకి దూరంగా ఉన్నాడు. గాయం కారణంగానే అతను బరిలోకి దిగలేదని తెలుస్తోంది.

## కేఎల్ రాహుల్ రిటైర్మెంట్ కు సిద్ధమయ్యాడా?

టీమ్ ఇండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతూ ఉన్నాడు కేఎల్ రాహుల్. వికెట్ కీపర్ గా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా సేవలు అందిస్తూ ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారిన పడి జట్టుకు దూరమైనప్పటినుంచి కూడా రాహుల్ ఇక వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకొని ఎంతో సమర్థవంతంగా ఇక ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అయితే గత కొంతకాలం నుంచి మాత్రం అతను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడటంతో.. ఇక అతని స్థానంలో మరొకరిని జట్టులోకి తీసుకోవడం చేస్తూ వస్తున్నారు సెలెక్టర్లు. అదే సమయంలో రోహిత్ శర్మ తర్వాత కేఎల్ రాహుల్ ఫ్యూచర్ కెప్టెన్ అవుతాడు అని అందరూ అనుకున్నప్పటికీ.. ఊహించని రీతిలో అతనికి చేదు అనుభవాలు ఎదురవుతూ వస్తున్నాయి. ఇక కెప్టెన్ అవడం కాదు కనీసం జట్టులో చోటు దక్కుతుందా లేదా అనే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే సెలక్టర్లు అతనిపై నమ్మకం ఉంచి జట్టులో చోటు కల్పించినప్పటికీ.. అతను మాత్రం ఇక వరుసగా విఫలం అవుతూ చివరికి జట్టులో స్థానం కోల్పోతూనే ఉన్నాడు. ఇటీవల కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ కాస్త అభిమానులను ఆందోళనకు గురిచేస్తుంది అని చెప్పాలి. ఏకంగా కేఎల్ రాహుల్ ఇంత తక్కువ వయస్సులోనే రిటైర్మెంట్కు సిద్ధమయ్యాడా అంటూ అందరూ



చర్చించుకుంటున్నారు అని చెప్పాలి. కోహ్లీ, రోహిత్ తర్వాత ఆ లెవెల్ లో కి వెళ్లిన ఆటగాడిగా గుర్తింపును సంపాదించుకున్న కేఎల్ రాహుల్ మొన్నటికి మొన్న జరిగిన శ్రీలంకతో వన్డే సిరీస్ లో కూడా విఫలమయ్యాడు. దీంతో త్వరలో బంగ్లాదేశ్ లో జరగబోయే సిరీస్ లో అతను ఆడతాడా లేదా అనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయ్. ఇలాంటి సమయంలో ఇక కేఎల్ రాహుల్ ఇన్స్టాగ్రామ్ లో పెట్టిన ఒక పోస్ట్ అందరిని ఆలోచింపచేస్తుంది. నిరాశతో కేఎల్ రాహుల్ రిటైర్మెంట్ ఆలోచన ఏమైనా చేశాడా ఏంటి అని అభిమానులు ఆందోళన చెందుతూ ఉన్నారు. ఏం జరగబోతుందో చూడాలి.

MOVIES TIME

శనివారం 24, ఆగష్టు 2024

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప-2



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ÷-లక్లైమాక్స్ పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తు?ండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు




## చిన్న సినిమా పెద్ద హిట్టు..

### 'ఆయ్' సినిమాకు రూ.10 కోట్ల కలెక్షన్స్

గీతా ఆర్ట్స్2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మాణంలో తెరకెక్కిన తాజా చిత్రం ఆయ్ . ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు అంజి కంచిపల్లి దర్శకత్వం వహించాడు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం మౌత్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ మూవీ విడుదలైన దగ్గరినుంచి కేవలం 8 రోజుల్లోనే రూ.10 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్ వలన థియేటర్‌ల సంఖ్య కూడా పెంచినట్లు తెలుస్తుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంటాడు కార్తీక్ (నార్నె నితిన్). కరోనా వలన లాక్ డౌన్ రావడంతో తన సోంతఊరు అయిన అమలాపురం వస్తాడు. అయితే అమలాపురంలో వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటునే తన చిన్ననాటి ఫ్రెండ్స్ అయిన హరి(అంకిత్ కోయ), సుబ్బు(రాజ్ కుమార్ కసిరెడ్డి)తో కలిసి సరదాగా గడుపుతుంటాడు. అయితే అదే ఊరిలో ఉన్న పల్లవి (నయన్ సారిక)ని చూసి ఫస్ట్ లుక్‌లోనే ఇష్టం పెంచుకుంటాడు. అయితే ఊరులో ఉండే పల్లవికి సోషల్ మీడియాలో చలాకీగా ఉండడంతో పాటు కులం పట్టింపులు ఎక్కువ. అయితే కార్తీక్ తన కులం వాడే అనుకుని లవ్ చేస్తుంది. అయితే కార్తీక్ కులం వేరని తెలిసిన పల్లవి తన తండ్రి (మైమ్ గోపి) అతడిని చంపేస్తాడని దూరం పెడుతుంది. ఈ క్రమంలో కార్తీక్ ఏం చేస్తాడు. పల్లవి, కార్తీక్‌ల ప్రేమను పల్లవి తండ్రి ఒప్పుకుంటాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## పెళ్ళికి ముందే ఐటమ్ సాంగ్‌లను రిజెక్ట్ చేస్తున్న శోభిత ధూళిపాళ్ల.?

టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్ల మరికొన్ని రోజుల్లో అక్కినేని కుటుంబంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ భామ పెళ్లి కాకముందే ఫ్యూచర్‌లో తన సినిమాలు ఎలా ఉండాలో డిసైడ్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే సినిమాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నాగ చైతన్యతో పెళ్లి అనంతరం స్పెషల్ సాంగ్‌లలో నటించనని చెప్పినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు ఫర్హాన్ అక్తర్, రణ్‌వీర్ సింగ్ కాంబోలో వస్తున్న డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ కోసం శోభితను సంప్రదించగా.. ఈ ఆఫర్‌ను రిజెక్ట్ చేసినట్లు సమాచారం. అయితే ఈ సినిమా కోసం ఇంకా ఏదైనా రోల్ ఉంటే చేస్తాను అని శోభిత అడిగినట్లు తెలుస్తుంది. మరోవైపు నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. చైతూ ప్రస్తుతం తండేల్ సినిమాతో బిజీలో ఉండగా.. శోభిత పలు వెబ్ సిరీస్‌లలో నటిస్తుంది. ఈ సినిమాలు కంప్లీట్ అయ్యాక వీరిద్దరు వెడ్డింగ్ ప్లాన్ ఉంటుందని సమాచారం.

## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

### మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.



## ప్రభాస్ మూవీలో నాట్యమయూరి.. ఇమాన్వీ రెమ్యునరేషన్ ఎంతో తెలుసా..?



ఇమాన్వీ.. అలియాస్ ఇమాన్ ఇస్మాయిల్.. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తోన్న పేరు. మొన్నటివరకు నెట్టింట రీల్స్ చేస్తూ.. సినిమాల్లోని పాటలకు అందంగా డ్యాన్స్ చేసిన ఈ అమ్మాయి త్వరలోనే వెండితెరపై కనిపించనుంది. ఇన్ స్టాలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు ఏకంగా ప్రభాస్ సరసన ఛాన్స్ కొట్టేసింది. డైరెక్టర్ హను రాఘవపూడి, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో రాబోతున్న కొత్త ప్రాజెక్టులో ఇమాన్వీ కథానాయికగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా లాంఛ్ అయ్యింది. ఈవేడుకలో ప్రభాస్ సరసన ఈ అమ్మాయి హీరోయిన్ అంటూ చిత్రయూనిట్ పరిచయం చేయడంతో ఒక్కసారిగా నెట్టింట సెన్సేషన్ అయ్యింది ఇమాన్వీ. దీంతో ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. అంతేకాదు ఒక్కరోజులోనే ఇమాన్వీకి లక్షకు పైగా ఫాలోవర్స్ పెరిగారంటే ఈ బ్యూటీ క్రేజ్ ఇన్ స్టాలో ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ సినిమాకు ఫౌజీ అనే టైటిల్ ఫిక్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ మూవీ కోసం ఇమాన్వీ తీసుకునే రెమ్యునరేషన్ గురించి ఇప్పుడు నెట్టింట ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది లేటేస్ట్ టాక్ ప్రకారం ఫస్ట్ మూవీ కోసం ఇమాన్వీ ఏకంగా రూ.1 కోటి పారితోషికం తీసుకుంటుందని సమాచారం. అయితే ఈ విషయం పై ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్న న్యూస్ ప్రకారం ప్రభాస్ సినిమా కోసం ఇమాన్వీ కోటి పారితోషికం తీసుకుంటుందట.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**